క్లుప్తంగా

అడ్వకేట్ క్లర్క్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జగ్గారావు



చివ్వెంల: సూర్యాపేట జిల్లా కోర్టు న్యాయవాదుల క్లర్క్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ క్లర్క్ సూరినేని జగ్గారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కంచర్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా అల్లి లింగరాజు, జాయింట్ సెక్రటరీగా బానోతు రవి, కోశాధికారిగా నీలా లోకేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది ఎండీ. ఫరిదోద్దీన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్, కొంపల్లి హరీష్, పాతులోతు సైదా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోళ్ల శ్రీనివాస్‌రెడ్డి భార్య బోళ్ల సరిత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. ఈ సందర్భంగా శనివారం మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాకి కృపాకర్‌రెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.60 వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల శేఖర్ రెడ్డి, మిర్యాల లింగారెడ్డి, చల్ల శ్రీకాంత్ రెడ్డి, ములకలపల్లి కరుణాకర్, సట్టు జనార్దన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన బొల్లెద్దు రాంబాబు ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబీకులను శనివారం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి పరామర్శించారు. రూ. 5వేల ఆర్థికసాయం చేశారు. పరామర్శించిన వారిలో కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాసరెడ్డి, గంగాధరి శ్రీనివాస్, కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, రాచకొండ వీరభద్రం, మెతుకు ప్రభాకర్‌రెడ్డి, శిగ రంజిత్, సంజీవరెడ్డి, నర్సింహ, వెంకటయ్య ఉన్నారు.

రూ.28వేల సాయం..



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

పెన్‌పహాడ్ : నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన దొంతగాని నాగయ్య ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి అతడి స్నేహితులు శనివారం రూ.28,300 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొండ జానకిరాములు, దొంతగాని సైదులు, సైదులు, బుగ్గారపు అశోక్, వెంకన్న, ఏపూరి నగేష్, బంటు సైదులు, మేకల అంతయ్య, చెరుకుపల్లి వెంకన్న, యగ్గడి మంగమ్మ, ఎండీ అమీనా, నకిరేకంటి సుశీల, సైదమ్మ, శిరీష, ప్రభాకర్, వీరస్వామి, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

అర్వపల్లి : పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీఎల్‌పీఓ నారాయణరెడ్డి కోరారు. రామన్నగూడెం రైతువేదికలో శనివారం జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, నాగారం మండలాల పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపీఓలు గోపి, మారయ్య, సందీప్‌తోపాటు మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం పీఏసీఎస్‌లో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఈఓ సత్యనారాయణ తెలిపారు. శనివారం పీఏసీఎస్‌కు యూరియా లోడు చేరినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు తావు లేకుండా రైతులందరికీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అవసరమైన రైతులు తీసుకెళ్లాలని కోరారు.

31న 'చలో కలెక్టరేట్'

చివ్వెంల: కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఈ నెల 31న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు టీయూసీఐ(ట్రేడ్‌యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా)రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ వెల్లడించారు. శనివారం చివ్వెంల మండల పరిధిలోని కుడకుడ గ్రామంలో నిర్వహించిన టీయూసీఐ జిల్లా కమిటీ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో గులాం హుస్సేన్, గోగుల వీరబాబు, ఐతరాజు వెంకన్న, రజాక్, రమేష్, రవి, సాహెబ్ హుస్సేన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మ, పాల్గొన్న నాయకులు

అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తిలో జీపీ భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



మద్దిరాల : చందుపట్లలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

తుంగతుర్తి : అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం వెంపటిలో అంగన్‌వాడీ భవనానికి, తుంగతుర్తిలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదల కోసం సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. వెంపటిలో రూ.12లక్షల నిధులతో అంగన్వాడీ భవనం, తుంగతుర్తిలో రూ.20 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవనం నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. తుంగతుర్తిలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతున్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రావులపల్లికి మార్చారని, కానీ సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వైద్యసిబ్బంది ఎమ్మెల్యేకు తెలిపారు. రావులపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనం మంజూరు చేయించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, దాయం ఝాన్సీ, యనగందుల సంజీవ, రాంబాబు, నాగరాజు, అజయ్, వెంకన్న, అనిల్ కాస్ట్రో, వీరబోయిన రాములు, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

మద్దిరాల : విద్యారంగం బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. చందుపట్లలో రూ.12లక్షల వ్యయంతో చేపడుతున్న అంగన్‌వాడీ కేంద్రం భవనం నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చందుపట్ల గ్రామంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. ముకుందాపురం గ్రామానికి చెందిన మీసాల జ్యోతిర్మయి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెకు మంజూరైన రూ.2,50,000 ఎల్‌ఓసీని బాధితురాలి భర్త రాజలింగానికి అందజేశారు. మామిండ్లమడవ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల జగన్‌రెడ్డి మాతృమూర్తి మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లుయాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తీకుల సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము వెంకన్న, కొమ్ము అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి కేవీపీఎస్ శిక్షణ తరగతులు



చివ్వెంల : కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చివ్వెంల : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే కేవీపీఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కుడకుడ గ్రామంలో నిర్వహించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి పోరాటాలు చేస్తున్న కేవీపీఎస్‌ను ఆదరించాలన్నారు. శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట కిరణ్, కాసర్ల సతీష్, మహేష్, వెంకన్న, సురేష్ పాల్గొన్నారు.

నాగారం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో జరిగే కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి కోరారు. శనివారం మండల కేంద్రంలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సీహెచ్ మల్లేష్, మరియమ్మ, శైలజ, స్వరూప, పాష తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయక కార్యదర్శి దేవరకొండ యాదగిరి కోరారు. అర్వపల్లిలో శనివారం రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, సిబ్బంది

- మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి

సూర్యాపేట అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారం, మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. శనివారం 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా సూర్యాపేటలోని 42వ వార్డులో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముందుండాల్సిన బాధ్యత మున్సిపాలిటీ సిబ్బందిదే అన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలపై తక్షణమే స్పందించేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ ఉయ్యాల సోమయ్య, మాజీ కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ, ఏఈ తిరుమలయ్య, వార్డు అధికారి రామసాని ప్రణీత, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, రుద్రంగి రవి, పాండురంగా చారి పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలి



సూర్యాపేట టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

సూర్యాపేటటౌన్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులుసు శ్రవణ్ కుమార్, శివ, పిడమర్తి భరత్, అశోక్, అజయ్, వేణు, గోపాల్, లెనిన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ మండల నాయకుడు బోరా లెనిన్ కోరారు. శనివారం తుమ్మలపెన్‌పహాడ్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ప్రవీణ్, నవీన్, వినయ్, పవన్, రవి, మహేష్, మనోజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ కోరారు. శనివారం పసునూర్ మోడల్ స్కూల్‌లో పీడీఎస్‌యూ విద్యార్థుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి గణేష్, జె.శివ, దగ్గుల సాత్విక్, రామ్‌చరణ్, మహేష్, మధు, గౌతమ్, క్రాంతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 21న వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సివిజన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్‌కార్డులను వెంట తెచ్చుకోవాలని కోరారు.

ఇసుక డంపులు సీజ్

మద్దిరాల : పిర్యానాయక్ తండా, మామిండ్లమడవ శివారులలో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంపులను శనివారం పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరన్న మాట్లాడారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అధికారుల సమావేశం

అర్వపల్లి : జాతీయ స్థాయిలో గ్రామ పంచాయతీ అవార్డులకు గ్రామాల ఎంపికలో భాగంగా శనివారం అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల అధికారుల నుంచి సమాచారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ నారా యణరెడ్డి, ఎంపీడీఓ టి. గోపి, మండల వైద్యాధికారి నగేష్‌నాయక్, ఏఓ గణేష్, ఎంఈఓ బాలు నాయక్, విద్యుత్ ఏఈ శ్రీకాంత్, సీహెచ్ఓ బిచ్చునాయక్, ఏఈలు నరేష్, శ్రావణి, ఏపీఎం నగేష్, ఏపీఓ ఉపేందర్, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ అనిత, లైన్‌మెన్ వెంకట్‌రెడ్డి, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే విక్రయించాలి



నాగారంలోని ఎరువుల దుకాణంలో స్టాక్‌ను పరిశీలిస్తున్న డీఏఓ శ్రీధర్‌రెడ్డి

నాగారం : ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి(డీఏఓ) జి. శ్రీధర్ రెడ్డి సూచించారు. శనివారం నాగారం, నాగారం బంగ్లా గ్రామాల్లోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీలర్లు స్టాక్ రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విత్తనాలు విక్రయించినప్పుడు రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. డీఏఓ వెంట ఏడీఏ రమేష్‌బాబు, మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, డీలర్లు ఉపేంద్ర, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా



తాళ్లగడ్డలో ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు, తదితరులు

సూర్యాపేటటౌన్ : రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో శనివారం విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 237 ప్రైవేట్ పాఠశాలల్లో 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఆయా పాఠశాలలకు రెండేళ్లుగా చెల్లించాల్సిన ఫీజులకు సంబంధించి రూ. 150 కోట్లకు పైగా బకాయి ఉందన్నారు. ఈ విషయమై విద్యార్థులు, వీరి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు అనేక మార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 23న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పులుసు శ్రవణ్, శివ, వేణు, గోపి, దీపక్, అజయ్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పోలుమల్ల పాఠశాలలో బోనాల పండుగ



పోలుమల్ల పీఎంశ్రీ పాఠశాలలో బోనాలను ఎత్తుకున్న చిన్నారులు

మద్దిరాల : పోలుమల్ల గ్రామంలోని పీఎంశ్రీ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ముందస్తుగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉపాధ్యాయులు విద్యార్థులతో బోనాలు తయారు చేయించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన



నాగారం : నషాముక్త్ భారత్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, తదితరులు

నాగారం : యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉమెన్ అండ్ చైల్డ్ డిసేబుల్ అండ్ సీనియర్ సిటిజన్ డిపార్ట్‌మెంట్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ భవాని అన్నారు. శనివారం మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే లక్ష్యాలు చేరుకోవచ్చు

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు పట్టుదల, తపనతో చదివితే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చని మోటివేషనల్ స్పీకర్ నారాయణ కవిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వైష్ణవి ఒలింపియాడ్ పాఠశాలలో విద్యార్థులకు గోల్ సెట్టింగ్, టైం మేనేజ్‌మెంట్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థుల లక్ష్యసాధనకు అనుసరించాల్సిన పద్ధతులు, వ్యూహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

అర్వపల్లి : బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. అర్వపల్లిలోని కేజీబీవీలో శనివారం పిల్లల చట్టాలు-వారి సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు ధైర్యంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయులు, తోటి స్నేహితులకు తెలియజేసి వాటి నుంచి పరిష్కారం పొందాలన్నారు. తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మోటివేటర్ పి. మల్లేష్, ఎస్ఓ నాగరాణి, పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, సీఆర్‌టీలు, గెస్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నూతనకల్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీహెచ్ఓ శరణ్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆయన సూచించారు. వసతి గృహం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పుష్ప, జ్యోతి, అంజయ్య, నగేష్ పాల్గొన్నారు.

వసతి గృహం పరిశీలన

నాగారం : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ మారయ్య అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌లోని వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వసతి గృహంలో రికార్డులను, విద్యార్థులకు అందించే భోజనాన్ని, కూరగాయలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ



తిరుమలగిరి : లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ చామంతి



నాగారంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ హరికిషోర్ శర్మ

తిరుమలగిరి : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందుతాయని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి అన్నారు. శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, డైరెక్టర్ ఎండీ హఫీజ్, రాపాక సోమేష్, మాసాన్‌పల్లి మోహన్, డీలర్లు రాములు, పందిరి వాసవి, పరశురాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వం జారీ చేసిన రేషన్‌కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరికిషోర్ శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. మండలానికి 429 నూతన రేషన్ కార్డులు, 919 కుటుంబ సభ్యుల నమోదు కార్డులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ షాహీన్‌బేగం, సీనియర్ అసిస్టెంట్ షఫీ, నాయకులు ఆకుల బుచ్చిబాబు, తొడుసు లింగయ్య, పాలెపు చంద్రశేఖర్, గుంటకండ్ల అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో గోరింటాకు సంబరాలు



చేతులకు పెట్టుకున్న గోరింటాకును చూపుతున్న విద్యార్థినులు



గోరింటాకుతో విద్యార్థినులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని శ్రీలక్ష్మీ వెంకటసాయి విద్యాసంస్థల్లో శనివారం ఆషాఢం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ మాట్లాడుతూ ఆషాఢం గోరింటాకు ప్రత్యేకతను విద్యార్థినులకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ స్వాతి, జ్యోత్స్న, అధ్యాపకులు నరేష్, ప్రభాకర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ బాక్సుల పంపిణీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని వేల్పుచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న పిల్లలకు శనివారం దాతలు తంగెళ్ల నాగయ్య, రమేష్, సైదులు టిఫిన్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అంగన్‌వాడీ అభివృద్ధికి పిల్లల తల్లిదండ్రులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఖమ్మంపాటి ధనలక్ష్మి, ఆయా సుశీల, గ్రామస్తులు పాల్గొన్నారు.



టిఫిన్ బాక్సులు పంపిణీ చేస్తున్న దాతలు